సాగర్ బోర్ వెల్స్
సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలు తీర్చేందుకు బోర్లు వేయబడును.
సంప్రదించండి: సాగర్ బోర్ వెల్స్
గౌతం బుద్ధా రోడ్, మంగళగిరి
బ్రాంచి ఆఫీస్: గుంటూరు,విజయవాడ
ఫోన్ :7981075683, 9652246869

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

For advertisements
Call @
9985253306
9440662699

అమరావతి, సంపుటి : 8 సంచిక : 39 పేజీలు : 4
Amaravati, Vol: 8, Issue: 40, Pages: 4
ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక వెల: రూ. 2.00
Andhra Pradesh CAPITAL's First Telugu Weekly Price: Rs. 2.00
సోమవారం 30,అక్టోబర్ - ఆదివారం 05,నవంబర్ -2023
Mon 30,Oct-Sun 05, Nov-2023
9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com
Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2015/66622 స్థాపితం:2015

# ఏపీఎస్ ఆర్టీసీ బస్సు డ్రైవర్ పై ఆగంతకుల దాడి









**రాజధాని వార్తలు,విజయవాడ:** దారి ఇవ్వలేదని ఆరోపిస్తూ, కొందరు దుండగులు ఆ డ్రైవర్‌ని చితకబాదిన ఘటన ఆంధ్రప్రదేశ్ లోని కావలి బైపాస్ దగ్గర జరిగింది. బస్సు డ్రైవర్‌ని బైపాస్ దగ్గర అడ్డుకున్న దుండగులు, బస్సు నుంచి ఆయన్ని కిందకు లాగేశారు. తర్వాత పిడిగుద్దులు గుద్ది, కాళ్లతో తన్నారు. మెడపై కాలితో తొక్కారు. దాదాపు ఐదారుగురు కలిసి ఈ దాడి చేశారు. ఒక్కరే అవ్వడంతో డ్రైవర్ వాళ్లను ఎదుర్కోలేకపోయారు. ఇంత జరుగినా, ప్రయాణికులు గానీ, అటుగా వెళ్లే వాహనదారులు గానీ, దుండగులను అడ్డుకునే ప్రయత్నం చెయ్యలేదు. బహుశా ఆ దుండగులు తమను కూడా అలాగే కొడతారేమో అని వారు భయపడి ఉండొచ్చు. ఎందుకంటే ఆ దుండగుల దాడి ఆ స్థాయిలో ఉంది.

దాడితో డ్రైవర్ సొమ్మసిల్లి పడిపోగా, ఓ ముసలాయన ఆ డ్రైవర్‌కి సపోర్ట్ ఇచ్చేందుకు రాగా, అతన్ని కూడా ఆ దుండగులు చితకబాదారు. ఇందుకు సంబంధించిన వీడియో.. సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దుండగలపై కఠిన చర్యలు తీసుకోవాలని నెటిజన్లు కోరుతున్నారు.

### ఆర్టీసీ బస్సు డ్రైవర్ పై దాడి చేసిన ముద్దాయిలను అరెస్ట్ చేసిన కావలి రూరల్ పోలీసులు

కావలి పరిధిలో RTC డ్రైవర్ పై జరిగిన దాడి కేసులో ఏడుగురు ముద్దాయిలు అరెస్ట్.. మిగిలిన వారి కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదు.. చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు..యస్.పి.

నేరం జరిగిన వెంటనే యస్.పి. ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ముద్దాయిల కోసం జల్లెడ పట్టిన నెల్లూరు పోలీసులు

మాయపూరిత మాటలు, బెదిరింపులకు పాల్పడి ప్రజలను మోసం చేయడమే వీరి నైజం. ముద్దాయిలపై గతంలోనూ పలు కేసులలో నిందితులుగా మరియు సస్పెక్ట్ షీట్ లు కలవు.

సాంకేతికత ఆధారంగా క్షుణంగా శోధించి 24 గంటలలోపు ముద్దాయిలను చాకచక్యంగా అరెస్ట్.

కేసు వివరాలు: Cr.No:217/2023 ఖ/ం 143, 341, 332, 307, 323, 427 r/w 34 IPC of Kavali Rural PS.

ఫిర్యాది-బొందిలి రామ్ సింగ్ తండ్రి రతన్ సింగ్, 52 సం.లు, బొందిలి కులం, గోసాల గ్రామము. పెనుమలూరు మండలం, కృష్ణ జిల్లా.
అరెస్టు అయిన ముద్దాయిల వివరాలు:- 1) బండి విల్సన్ తండ్రి సుధాకర్, 42 yrs. కులం ఎరుకల, వెంకన్నపాలెం గ్రామము, తోటపల్లి గూడూరు మండలం వీరు
2) ఇతను 14 కేసులలో వివిధ పోలీసు స్టేషన్ల యందు ముధాయి గావున్నార పుట్టా శివకుమార్ రెడ్డి ఆ మహేంద్ర రెడ్డి తండ్రి మధుసూధన్ రెడ్డి, 24 yrs, కులం రెడ్డి, ఇందిరానగర్, కావలి, అల్లూరు పేట, అల్లూరు మండలం. వీరు 08 కేసులనందు వివిధ పోలీసు స్టేషన యందు ముద్దాయిగానూ మరియు కావలి ? టౌన్ నంద Suspect sheet కలదు 3) షేక్ ఖాజావలి ఆ మల్లి తండ్రి మస్తాన్, 33yrs. కులం దూదేకుల, గుడిపాడు గ్రామము, A.S పేట మండలం, న్యూ శివాలయం, తుఫాన్ నగర్, కావలి టౌన్. కుప్పాల వంశీ రాంబాబు, 18 yrs, కులం కృష్ణ బలిజ 7 Near ASR కళ్యాణమండపం, ఇందిరా నగర్, కావలి టౌన్.
5) షేక్ కలీమ్ చోటు తండ్రి ఫైయాజ్, వయస్సు 29 సం.లు, మైపాడ్ రోడ్డు, నెల్లూరు టవున్, 6) షేక్ ఇలియాజర్ తండ్రి జిలాని, వయస్సు 35 సం.లు, కులము ముస్లీం, నారాయణరెడ్డి పేట గ్రామము, ఇందుకూరుపేటి మండలము.
7) షేక్ బాజీ తండ్రి ఖాజావలి, 31 %ఎతీం%. కులం ముస్లిం, R.R స్కూల్ వీధి, రామ్మూర్తిపేట్, కావలి టౌన్.

మిగిలిన ముద్దాయుల కోసం ముమ్మర గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.
తేది 26.10.2023 న ఫిర్యాది రామ్ సింగ్ టి. శ్రీనివాసరావు లు విజయవాడ ఆటోనగర్ డిపోకు, చెందిన సూపర్ లగ్జరీ AP 16 Z 0702 నెంబరు గల బస్సునకు డ్రైవర్లుగా డ్యూటీలో వుండి బెంగుళూరు నుండి విజయవాడ కు వెళ్తుండగా సాయంత్రం 5 గంటల సమయంలో కావలి పట్టణంలోని చేపల మార్కెట్ వద్ద RTC బస్సుకు ముందు ఆగి వున్న కారును చూచి డ్రైవరు రామ్ సింగ్ హారన్ కొట్టగా కారులోని నలుగురు వ్యక్తులు దిగివచ్చి ఫిర్యాదితో గొడవ పెట్టుకొని ముందర వాహనాలు వుంటే ఊరికే హారన్ కొడతావా అని రామ్ సింగ్ ను చేత్తో కొట్టారని, అక్కడ కోందరు సర్దుబాటు చేయగా, తిరిగి ఫిర్యాది వారి బస్సును విజయవాడ వైపునకు వెళు తుండగా నేషనల్ హైవే- 16 ప్రక్కన మద్దురుపాడు సర్వీసు రోడ్డులో AMC మార్కెట్ యార్డ్ దాటిన తరువాత సాయంత్రం 6 గంటలకు పై తెలిపిన ముద్దాయిలు రెండు కార్లలో వచ్చి పిర్యాది బస్సును అడ్డగించి పిర్యాది యొక్క విధులకు ఆటకంపరుస్తూ బస్సులో నుండి పిర్యాదిని క్రిందకు లాగి పడవేసి చంపాలనే ఉద్దేశ్యంతో కడపు, గొంతు మీద, కాళ్ళతో తోక్కి, చేతులతో విచక్షణారహితముగా కొడుతూ అడ్డు వచ్చిన సహ డ్రైవర్ శ్రీనివాసరావు ను కూడ కాళ్ళు చేతులతో కొట్టుతుండగా, బస్సులోని ప్రయాణికులు సెల్ నందు వీడియో తీస్తుండగా, సదరు సెల్ ఫోన్ ను నేలకు కొట్టి ధ్వంసము చేసినారు, ముద్దాయిలు కొట్టిన దెబ్బలకు ఫిర్యాది స్పృహ తప్పి రోడ్ పై పడిపోగా, ఫిర్యాదు మేరకు కావలి రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడమైనది.


నెల్లూరు జిల్లా యస్.పి. డా. కె. తిరుమలేశ్వర రెడ్డి.IPS ఆదేశాల మేరకు, అడిషనల్ యస్.పి. (అడ్మిన్) డి. హిమవతి, కావలి DSP వెంకటరమణ పర్యవేక్షణలో కావలి రూరల్ సి.ఐ రాజేష్ అద్వర్యంలో, ప్రత్యేక బృందాలుగా ఏర్పడి, దాడిని చిత్రీకరించిన వీడియో మేరకు, ముద్దాయులను గుర్తించి, సాంకేతికత ఆధారంగా పై తెలిపిన ముద్దాయిలను వెతుకుతుండగా నెంబర్ ప్లేట్ లేకుండా ఉన్న కార్ లో కావలి టౌన్ నుండి తుమ్మలపెంట రోడ్ ద్వారా హైవేకు వెళ్లి పారిపోతుండగా కావలి రూరల్ యస్.ఐ. గారు , వారి సిబ్బంది చాకచక్యంగా అరెస్ట్ చేయడమైనది.

పై కేసులో ముద్దాయిలను అరెస్ట్ చేయుటలో ప్రతిభ చూపిన కావలి రూరల్ సి.ఐ. యమ్. రాజేష్ కావలి రూరల్ యస్.ఐ. యస్. సుమన్ గారిని , వారి సిబ్బందిని జిల్లా యస్.పి. అభినందించి రివార్డులు అందించారు.

Visit us at
rajadhanivartalu.com

# ఏపీలో రైళ్లు ఢీకొన్న ఘటనపై తమిళనాడు సీఎం స్టాలిన్ వ్యాఖ్యలు

చెన్నై: విజయనగరం జిల్లాలో ఘోర రైలు ప్రమాదంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ స్పందించారు. ఈ ఘటన తనను కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నాణ్యమైన వైద్య సహాయన్ని అందించాలని కోరారు. ఒడిశాలోని బాలాసోర్ జిల్లాలో కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ దుర్ఘటన సంభవించిన కొద్ది నెలల వ్యవధిలో అలాంటి ప్రమాదమే మళ్లీ చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తోందని




సీఎం జగన్ ఈరోజు (20-10-2023) రైలు ప్రమాద స్థలాన్ని సందర్శించనున్నారు.

స్టాలిన్ పేర్కొన్నారు. దేశంలో లక్షలాదిమంది తమ ప్రయాణాల కోసం రైల్వేలపై ఆధారపడుతున్నారని గుర్తు చేశారు. ప్రజా రవాణాలో అత్యంత కీలకమైన రైల్వేల్లో తరచూ ఇలాంటి ప్రమాదాలు సంభవించడం.. ప్రమాద ఘంటికలను సూచిస్తోందని స్టాలిన్ చెప్పారు. రైల్వే మంత్రిత్వ శాఖ.. తన భద్రత చర్యలను అత్యవసర పునఃసమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. మరింత మెరుగుపర్చుకోవాలని చెప్పారు.
తరచూ సంభవించే ప్రమాదాల వల్ల రైల్వే వ్యవస్థపై ప్రయాణికు తమ విశ్వాసాన్ని కోల్పోయే అవకాశం ఉందని హెచ్చరించారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం.. కాలానుగుణంగా రైల్వే నెట్‌వర్క్ ఆధునికీకరణ, భద్రత చర్యల పెంపుపై నిర్ణయాలను తీసుకోవాలని స్టాలిన్ సూచించారు. మున్ముందు రైలు ప్రమాదాలు జరక్కుండా నివారించడానికి సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని చెప్పారు.

రైలు ప్రమాద ఘటన బాధితులకు ఎక్స్‌గ్రేషియా విజయనగరం జిల్లా కంటకాపల్లి వద్ద జరిగిన రైలు ప్రమాద దుర్ఘటనపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. విశాఖ నుంచి రాయగడ వెళ్తున్న ప్యాసింజర్ రైలుకు ప్రమాదం జరిగినట్టుగా ప్రాథమిక సమాచారం వచ్చిందని, ఈ ఘటనలో నాలుగు బోగీలు పట్టాలు తప్పాయి.

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విజయనగరం సమీప జిల్లాలైన విశాఖపట్నం, అనకాపల్లినుంచి వీలైనన్ని అంబులెన్స్‌లను తెప్పించి, సమీప ఆస్పత్రుల్లో చికిత్స అందిస్తున్నారు. వైద్య ఆరోగ్య, పోలీసు, రెవిన్యూ సహా ఇతర ప్రభుత్వ శాఖలు సమన్వయంతో వేగంగా సహాయక చర్యలు చేపట్టి, క్షతగాత్రులకు సత్వర వైద్య సేవలు అందిస్తున్నారు.

మంత్రి బొత్స సత్యన్నారాయణ, స్థానిక కలెక్టర్, ఎస్పీ కూడా అక్కడే ఉండి సహాయ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. ప్రకటన రైలు ప్రమాద ఘటనలో మరణించిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు అన్నిరకాల చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశాలు జారీచేశారు. మృతుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారికి రూ.10 లక్షలు, తీవ్రంగా గాయపడ్డవారికి రూ.2 లక్షల సహాయం అందించాలన్నారు. అలాగే మరణించన వారిలో ఇతర రాష్ట్రాలకు చెందిన వారు ఉంటే వారికి కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున, తీవ్రంగా గాయపడ్డవారికి రూ 50వేల చొప్పున సహాయం అందించాలని ముఖ్యమంత్రి జగన్ అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే.

విజయనగరం: జిల్లా సర్వజన ఆసుపత్రిలో క్షగాత్రులకు వైద్య సహాయ చర్యలను పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు.
- మృతి చెందిన 13 మందిలో ఇప్పటివరకు 11 మృత దేహాలు గుర్తింపు... కలెక్టర్
- మృతులకు ఒక్కొక్కరికి రూ.10 లక్షలు వరకు వచ్చే అవకాశం. క్షత గాత్రులకు రూ.2 లక్షలు వరకు పరిహారం.. కలెక్టర్
- జిల్లా సర్వజన ఆసుపత్రిలో 38 మందికి చికిత్స
- విశాఖ కేజీహెచ్, ఎన్.ఆర్.ఐ., మెడికవర్ ఆసుపత్రిలో ఒక్కొక్కరు చొప్పన వైద్య చికిత్స.
- వైద్య సహాయ చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తున్నాం ...కలెక్టర్
- మృత దేహాలను పోస్టు మార్టం నిర్వహించి, బంధువులకు అప్పగిస్తాం.
- 13 మంది రైలు ప్రమాద మృతుల్లో ఇప్పటివరకు(10-30-2023) 11 మంది గుర్తింపు...కలెక్టర్

### తెలుగు రాష్ట్రాల్లో పెరుగుతున్న చలి

ఏపీలోని కోస్తాప్రాంతంలో శుక్రవారం సాయంత్రం భారీ వర్షం పడింది. వాతావరణంలో అనూహ్య మార్పులు ఇందుకు కారణం అయ్యాయి. దీంతో వాతావరణ అధికారులు దీన్ని ముందుగా అంచనా వెయ్యలేదు. తెలుగు రాష్ట్రాల్లో రాత్రివేళ ఉష్ణోగ్రతలు మెల్లగా పడిపోతున్నాయి. దాంతో చలిగాలులు నిద్రపట్టకుండా చేస్తున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో పరిస్థితి తీవ్రంగా ఉంది. భారత వాతావరణ విభాగం (IMD) ప్రకారం నేడు తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన లేదు. తమిళనాడు, పుదుచ్చేరి, కోస్తా కర్ణాటకకు మాత్రం కొద్దిగా వర్ష సూచన ఉంది.

వాతావరణ శాఖ అంచనాల ప్రకారం శనివారం నుంచి రాయలసీమపై మేఘాలు బాగా వస్తాయి. రాయలసీమతోపాటూ దక్షిణ తెలంగాణ, హైదరాబాద్‌పై మేఘాలు వస్తాయి. దక్షిణ రాయలసీమలో జల్లులు కురుస్తాయి. ఉష్ణోగ్రతలు గమనిస్తే.. తెలంగాణలో రాత్రివేళ కనిష్ఠంగా 19 డిగ్రీల సెల్సియస్, గరిష్ఠంగా 21 డిగ్రీల సెల్సియస్ ఉంటాయి. ఆంధ్రప్రదేశ్‌లో రాత్రివేళ కనిష్ఠంగా 26 డిగ్రీల సెల్సియస్, గరిష్ఠంగా 26 డిగ్రీల సెల్సియస్ ఉంటాయి. అలాగే తెలంగాణలో పగటివేళ కనిష్ఠంగా 21 డిగ్రీల సెల్సియస్, గరిష్ఠంగా 32 డిగ్రీల సెల్సియస్ ఉంటాయి. ఆంధ్రప్రదేశ్‌లో పగటి వేళ 27 డిగ్రీల సెల్సియస్, మాగ్జిమం 32 డిగ్రీల సెల్సియస్ ఉంటాయి. తేమ శాతాన్ని గమనిస్తే, తెలంగాణలో మధ్యాహ్నం వేళ 31 శాతం తేమ ఉంటుంది. ఏపీలో మధ్యాహ్నం 57 శాతం తేమ ఉంటుంది. పశ్చిమ రాయలసీమలో మాత్రం 45 శాతం ఉంటుంది. దీంతో మధ్యాహ్నం వేళ పశ్చిమ రాయలసీమ, తెలంగాణలో వేడి వాతావరణం ఉంటుంది. మొత్తంగా నేటి నుంచి వాతావరణంలో చలి మరింత పెరిగే అవకాశాలున్నాయి.

# రాజధాని వార్తలు

## ఆగంతకులను కోర్టులు త్వరగా, కఠినంగా శిక్షించాలని...

### బాధ్యతా రహితమైన పౌరులు – పౌర సేవ చేయలేని ప్రజలు...


మనలో చాల మంది బాధ్యతా రహితంగానే ప్రవర్తిస్తున్నాం. నెల్లూరు జిల్లా కావలి నగర శివార్లలో ఇటీవల ఏపియస్ఆర్టీసీ బస్సు డ్రైవేర్ను ఏకాకి చేసి కొడుతున్నప్పటికీ బస్సులోని ప్రయాణికులెవ్వరూ ఆపటానికి ప్రయిత్నించకపోగా ప్రేక్షకులు గానే ఉండి పోయారు. ఆగంతుకుల దగ్గిర ఆయుధాలు లేనట్లు గానే ఉంది. చేతులు కాళ్ళ తోనే డ్రైవేర్ను కొట్టారు. ఆపీస్ట్టీసీ బస్సు లోని ప్రయాణికులు ఓ 10 మంది కలిసి ఆగంతుకులను అడ్డుకొవలసింది. ఎవరో వీడియో తీశారు. దీంతో ఆగంతకులు పట్టుకోవటానికి సహకరించింది . ఈ సంఘటనలో సాటి వ్యక్తిని సహకరించుకోలేని సమాజ పరిస్థితి మనకు కనపడుతోంది . మనదాకా వచ్చేవరకు స్పందించని బాధ్యతా రహితమైన పౌరులు ఉన్నారు. ప్రజలకు కొంచెం తెగువ ఉంటె బాగుండేది. డ్రైవర్ దెబ్బలనుండి కాపాడబడేవారు.

నెల్లూరు జిల్లా కావలి నగర శివార్లలో ఇటీవల జరిగిన ఈ ఘటన తెలిసి నెటిజన్లు విస్తుపోయారు. బస్సు డ్రైవర్‌ను కొట్టిన ఆగంతకులను కఠినంగా శిక్షించమని సోషల్ మీడియా లో అనేక పోస్టులు పెడుతున్నారు. బస్సు డ్రైవర్ తన దారిలో వెళ్లేందుకు ప్రయత్నించి ఎదురుగా ఉన్న కారుకు హారన్ మోగించినట్లు అధికారులు చెబుతున్నారు. కారులో వెళ్లేవాడు హారన్ మోగించినందుకు కోపంతో డ్రైవర్‌ని చితకబాదారు. ఆ తర్వాత స్థానిక కానిస్టేబుల్ ద్వారా విషయాన్ని అక్కడే పరిష్కరించారు.

అయితే కారులో ఉన్న వ్యక్తులు తమ స్నేహితులను పిలిచి కావలి నగర శివార్ల వరకు బస్సును వెంబడించి బస్సును ఆపారు. అనంతరం బస్సు డ్రైవర్‌ను బస్సులో నుంచి బయటకు లాగి దాదాపు 14 మంది కనికరం లేకుండా కొట్టారు. వృద్ధుడైన ఒక సహ ప్రయాణీకుడు అభ్యంతరం చెప్పడానికి ప్రయత్నించాడు, అతన్ని కూడా కొట్టాడు. ఇది అనాగరిక చర్య. పోలీసుల విచారణలో వీరిపై వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. కావలి ప్రాంత న్యాయవాదులు ఈ రౌడీల కోసం కోర్టులలో వాదించబోమని చెప్పడం స్వాగతించదగ్గ చర్య. అలాగే రాష్ట్రంలో చాలా మంది రౌడీలకు మద్దతిచ్చే రాజకీయ పెద్దల నుంచి ప్రభుత్వం ఎలాంటి ఒత్తిడికి లోనుకాకూడదు.

అలాగే ఏపియస్ఆర్టీసీ బస్సు లలో పెప్పర్ స్ప్రే పెడితే కొంతవరకు ఆత్మరక్షణ కు ఉపయోగపడవచ్చు. ఆ దిశగా ప్రభుత్వం ఆలోచించవచ్చు. బాధ్యతా హితమైన పౌరులు పౌర సేవ పై కొంచెం దృష్టి పెట్టి ఇలాంటి సంఘటలు జరిగినప్పుడు బాధ్యతా గా వ్యవహరించా లని కోరుతున్నా. డ్రైవర్‌ను కొట్టిన ఆగంతకుల ను కోర్టులు త్వరగా , కఠినంగా శిక్షించాలని ఆశిస్తున్నాను. ఈ శిక్ష ఇతర రౌడీ మూకలు భయపడే సందేశంగా ఉండాలి.

## ప్రజల గోడు వినేదెవ్వరు-ప్రజాసమస్యలు తీరేదెప్పుడు?



**రాజధాని వార్తలు, తాడేపల్లి:** అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళులా జనరంజక పాలన అందించాలని భారతరాజ్యాంగం ప్రకారం అద్భుతంగా నిర్మించుకున్న పరిపాలన వ్యవస్థ (రాజకీయ, అధికార వ్యవస్థలు). రాజకీయ వ్యవస్థ ప్రజలసమస్యలు అర్ధం చేసుకొని వాటికి అనుకూలంగా చట్టాలు చేయటానికి , అధికార వ్యవస్థ చట్టాలను ప్రజల చుట్టాలుగా మార్చి మంచి పాలన అందించటానికి. ఇది అంబేద్కర్ రచించిన మన రాజ్యాంగ పరమార్ధం.

కానీ వాస్తవంలో జరుగుతున్నదేమిటి? చట్టాలు చేసేవారే వాటిని తమ కాలిక్రింద చెప్పులా మార్చుకొని అందినంత దండుకోవటం, ఎక్కడికక్కడ కర్చీఫ్ వేచి తమ సామ్రాజ్యాలు విస్తరించుకోవడం. పోనీ ఇక్కడితో వదులుతారంటే అదీలేదు, ప్రజాసమస్యలు తీర్చవలసిన అధికారులను తమ మరియు
తమ వందిమాగతుల గొంతెమ్మ కోర్కెలు తీర్చమని వేధించడం, నాయకుల కనుసన్నల్లో పోస్టింగులు పొందిన అధికారగణం, ఏలినవారి సేవచేసుకుంటూ తరించటం వెరసి ఇది ప్రస్తుత మన దేశముఖచిత్రం.

పైవన్నీ దాటుకొని కొంతవరకైనా ప్రజా సమస్యలపై దృష్టి పెడదామనుకొంటే, దానికి కూడా అవకాశాలు చాలా తక్కువ. ప్రభుత్వ అధికార కార్యక్రమాలకంటే ఖచ్చితంగా ప్రోటోకాల్ పాటించాలి, అధికారులు ప్రజాప్రతినిధులను అనుచరించవలచిందే. కానీ ప్రస్తుతం పెళ్లిళ్లు, చావులు మాత్రమే కాదు, పుట్టిన రోజులు, ఓణీలు, పంచెలు, బెట్టింగ్ పార్టీలు, మొక్కులు అంటూ అనేక సందర్భాలు మరీ కల్పించి శాసన సభ్యులను , మంత్రులను, నాయకులను పిలవటం, వారి వెంట అధికారులు కూడా వెళ్లడం, ఈ జబ్బు గ్రామస్థాయి నాయకులకు , అధికారులకు విస్తరించటం, ప్రజాసమస్యలపై దృష్టి పెట్టవలచిన విలువైన కాలాన్ని ఇలా వృధా చేయటం కడు శోచనీయం. రాజకీయనాయకులకంటే ఓట్లు దండుకోవడానికి ఇలాంటివి అవసరం . కానీ ప్రోటోకాల్ పేరుతో అధికారుల సమయం వృధా చేయటం మంచి పద్దతి కాదు. ఆఫీసు సమయాల్లో వుండి ప్రజాసమస్యలు తీర్చవలసిన అధికారులు ఇలా చక్కర్లు కొట్టటం ఎంతవరకు సబబు? నాకు తెలిసినంతవరకు ప్రజాప్రతినిదులకు ఇల్లాంటి ప్రోటోకాల్ అధికారికంగా లేదు.

గ్రామాల్లో ప్రజలు పొలం పనులు చేసుకొంటూ సమయం దొరికినప్పుడు పనికోసం ఆఫీసులకు వస్తారు. అదేసమయంలో అధికారులు లేకపోవటం, ఉన్న ఎదో పని ఉంది , రేపురా ఎల్లుండిరా అని పంపించడం, వారు మళ్ళీ రాక పోవడం, వచ్చినా ఇదొక కుంటిసాకులు చెప్పి త్రిప్పి పంపటం అనేవి ఒక్కొక జిల్లాలో పేరుకుపోయిన లక్షల అపరిస్కార సమస్యలకు నిదర్శనం. సమస్యలు ఉన్నా ఏదో పండించుకుంటున్నారు, తింటున్నారు కాబట్టి గమ్మున ఉంటున్నారు. అదే భూమి ప్రశ్నర్ధకంగా మారినరోజు తిరగబడటం, తెగించటం, చేతకాని వాళ్ళు ఆత్మహత్యలు చేసుకోవడం చూస్తున్నాం. ఇది చాల తీవ్రమైన సమస్య, ఖచ్చితంగా పరిస్కారం కనుక్కోవలచిందే.

అధికారులు సమయం కేటాయించడంతో పాటు , ఇప్పుదున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సమస్యలను క్రోడీకరించి పరిష్కరించవలచి ఉంది. వివిద శాఖలు, కొన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి, సమస్యలు అర్ధం చేసుకొని వాటిని గ్రూపులుగా చేసి టెక్నాలజీపరమైన జవాబుదారీతనం తీసుకురావాలి.

ఢిల్లీ రాష్ట్రంలో అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలో ఇల్లాంటి మార్పులు కొంతవరకు జరిగాయని విన్నాం. గ్రామసచివాలద్వారా ప్రజల వద్దకు పాలన ఆంధ్ర ప్రదేశ్ తీసువచ్చిన పరిపాలన సంస్కరణ. ఆచరణలో దీనిని ముందుకు తీసుకుకొని వెళ్లాలంటే అనేక వ్యవస్థపరమైన మార్పులు చేయాల్చిందే. ఇలాంటివి ఆచరణలోకి వస్తేనే ప్రజా సమస్యలకు కొంతవరకైనా పరిస్కారం దొరుకుతోంది.

**– బొంతు గురువా రెడ్డి**

RAJADHANIVARTALU.C0M

2bhk Apartments at just INR 35lakhs in Mangalagiri area. Call 9440662699

## బస్సు యాత్ర ద్వారా సంక్షేమ అభివృద్ధిని...

**■ వైయస్సార్సీపి సామాజిక సాధికారిత లక్ష్యాన్ని- బస్సు యాత్ర ద్వారా సంక్షేమ అభివృద్ధిని ప్రజలకు వివరిద్దాం**

సామాజిక సాధికారిత విప్లవాన్ని జయప్రదం చేయడమే లక్ష్యంగా, 53 నెలల జగనన్న పాలనలో జరిగిన సంక్షేమాభివృద్ధిని ప్రతి గుండెకు దట్టించేలా, వివరించేందుకు, నిర్వహిస్తున్న సామాజిక సాధికారిత బస్సు యాత్రలో, అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చే బస్సు యాత్ర ద్వారా సంక్షేమ అభివృద్ధిని యాలని, నవరత్నాలు ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ అంకం రెడ్డి నారాయణమూర్తి ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ యాత్ర అక్టోబర్ 26న ప్రారంభమై, డిసెంబర్ 31 వరకు మూడు దశల్లో జరుగుతుందన్నారు. మొదటి దశయాత్ర ఈనెల 26న ఉత్తరాంధ్రలో ఇచ్చాపురం, సర్కారులో తెనాలి, రాయలసీమలోని సింగనమల నియోజకవర్గాలలో ఒకేసారి ప్రారంభమైందని, ప్రతిరోజు మూడు చోట్ల ఒక్కో శాసనసభ నియోజకవర్గంలో, ఆయా నియోజకవర్గాల శాసనసభ్యుల లేదా సమన్వయకర్తల సారథ్యంలో యాత్ర జరిపి,ఒక్కో ప్రాంతంలో శాసనసభ నియోజకవర్గాల వారీగా ఒక్కో భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. తొలి దశలో మూడు ప్రాంతాలలోని 39 శాసనసభ నియోజకవర్గాలలో జరిగే బస్సు యాత్రను, భారీ బహిరంగ సభలతో జరిపి,నవంబర్ 9తో ముగుస్తుందని, తర్వాత రెండవ దశ, మూడవ దశ షెడ్యూల్ ప్రకారం బస్సుయాత్రలు జరిగే డిసెంబర్ 31 తో 175 నియోజకవర్గాలు పూర్తి చేస్తారన్నారు.

ఈ బస్సు యాత్రలో 2019 ఎన్నికల ప్రణాళిక (మేనిఫెస్టో)లోని 99.5% వాగ్దానాలు ఇప్పటివరకు అనేక పథకాల పేర్లతో ముఖ్యంగా నవరత్న పథకాలను అమలుపరిచి,నేరుగా డిబిటి విధానంలో లబ్ధిదారుల ఖాతాలలో జమ చేసిన రూ2.38 లక్షల కోట్ల గురించి, నగదు బదిలీయేతర విధానంలో, మ్యానిఫెస్టోలో చెప్పని మరికొన్ని కొత్త పథకాల ద్వారా రూ 2.33 లక్షల కోట్లు కలిపి ఇంతవరకు రూ 4.71 లక్షల కోట్లు లబ్ధిని ఆయా సామాజిక తరగతుల వారీగా ఎలా లబ్ధి చేకూర్చారో, ఈ యాత్ర ద్వారా ప్రజలకు సమగ్రంగా వివరించాలన్నారు. దళితులైన ఎస్సీలు, అడవి బిడ్డలుగా ఉన్న ఎస్టీలు, బలహీన వర్గాలుగా ఉన్న బీసీలు, అల్ప జనమత వర్గాలైన మైనారిటీలు, మరియు అగ్రకుల పేదలకు, ప్రజలందరికీ ఆర్థికంగా, రాజకీయంగా తమ తమ జనాభా దామాషాకు మించి 60 నుండి 75% వరకు చిత్తశుద్ధితో సామాజిక న్యాయం జరిపి, అన్ని తరగతుల ప్రజల సాధికారితకు వైసిపి ప్రభుత్వం ఎలా దోహదమవుతున్నదో సవివరంగా తెల్పాలన్నారు. మంత్రి మండలి నుండి నామినేటెడ్ పదవుల వరకు 80 శాతానికి పైగా పదవులు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు ఇచ్చి, మునుపెన్నడూ లేని విధంగా, రాజకీయ సాధికారిత జరిపి,సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటినుండి ఇప్పటిదాకా రాష్ట్రంలో నాలుగు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఉండగా, గడచిన 53 నెలల్లోనే జగనన్న ప్రభుత్వం 2.07 లక్షల ఉద్యోగాలు ఇవ్వగా,వాటిలో 50% బహుజన వర్గాలకే ఇచ్చిన వివరాలను ప్రజలందరికీ తెలియజేయాలన్నారు. విద్య, వైద్యం,వ్యవసాయం, సంక్షేమం, అభివృద్ధి రంగాలలో తీసుకొచ్చిన విప్లవాత్మక సంస్కరణల గురించి,వాటి వల్ల అన్ని వర్గాల ప్రజలకు జరిగిన మేలు గురించి, వివిధ రాష్ట్రాల జాతీయ,అంతర్జాతీయ సంస్థలు, ప్రముఖులు ప్రశంసించిన తీరుల గురించి ప్రజలందరికీ బస్సుయాత్ర ద్వారా తెలియజేయాలన్నారు

## ప్రధాన నగరాల్లో బంగారం ధరలు..



దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల పది గ్రాముల పసిడి ధర రూ.56,950 ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.62,110 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,800, 24 క్యారెట్ల ధర రూ.61,960, కోల్‌కతాలో 22 క్యారెట్ల రేటు రూ.56,800, 24 క్యారెట్ల ధర రూ.61,960, చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.57,050, 24 క్యారెట్ల ధర రూ.62,250 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,800, 24 క్యారెట్ల ధర రూ.61,960, కేరళలో 22 క్యారెట్ల ధర రూ.56,800, 24 క్యారెట్ల ధర రూ.61,960గా ఉంది.

తెలుగు రాష్ట్రాల్లో..

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.56,800 ఉంటే.. 24 క్యారెట్ల ధర రూ.61,960 గా ఉంది. విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో 22 క్యారెట్ల పది గ్రాముల పసిడి ధర రూ.56,800, 24 క్యారెట్ల ధర రూ.61,960 గా ఉంది.

వెండి ధరలు..

ఢిల్లీలో వెండి కిలో ధర రూ.74,600 లుగా ఉంది. ముంబైలో వెండి ధర రూ.74,600, చెన్నైలో రూ.77,500, బెంగళూరులో రూ.73,750, కేరళలో రూ.77,500, కోల్‌కతాలో రూ.74,600 ఉంది. హైదరాబాద్‌లో వెండి కిలో ధర రూ.77,500, విజయవాడ, విశాఖపట్నంలో కిలో వెండి ధర రూ.77,500 లుగా ఉంది.






# చంద్రబాబు అక్రమ అరెస్ట్ పై 46వ రోజూ కొనసాగిన నిరసనలు



**రాజధాని వార్తలు, తాడేపల్లి:** టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ టీడీపీ శ్రేణుల నిరసనలు 46వ రోజూ కొనసాగాయి. నందిగామ నియోజకవర్గం చందర్లపాడులో నల్ల కండువాలతో పార్టీ శ్రేణుల నిరసన తెలిపారు. మైలవరంలో మాజీ మంత్రి దేవినేని ఉమా ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు.

గొల్లపూడి పార్టీ కార్యాలయం నుండి వన్ సెంటర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద వరకు కాగడా ర్యాలీ చేపట్టారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం కండ్రిక సెంటర్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద కాగడాల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి పోలీట్ బ్యూరో సభ్యులు బొండా ఉమా మహేశ్వర హాజరయ్యారు. గుంటూరు లాడ్జి సెంటర్ లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసనకు టీడీపీ శ్రేనులు 'భువనమ్మకు అండగా చంద్రన్నకు తోడుగా' పేరుతో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనుమతి లేదని పలువురిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

భీమిలిలో టీడీపీ నాయకులు నిరసన చేపట్టగా నిరసనను పోలీసులు అడ్డుకోవడంతో పోలీసులకు, టీడీపీ కార్యకర్తలకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ నుండి బయట పడాలి, ఆరోగ్యంగా ఉండాలి అని ఏడవ రోజు సర్వమత ప్రార్థన నిర్వహించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంఛార్జ్ మొహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో గుంటూరు బస్టాండ్ ఎన్టీఆర్ సర్కిల్ వద్ద బ్లడ్ ఫర్ బాబు పేరుతో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం కంబదూరు మండలం మర్రిమాకులపల్లి గ్రామంలో హనుమంతురాయ చౌదరి ఆధ్వర్యంలో శివాలయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మర్రిమాకులపల్లి నుండి ములకనూరు కొండ పైకి తిమ్మప్పస్వామి దేవాలయం వరకు 10 కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టారు. చంద్రబాబు నాయకుడు ఆధారాల్లేని అక్రమ అరెస్టు చేసి 50 రోజులైన సందర్భంగా సాలూరు నియోజకవర్గంలో గుమ్మడి సంధ్యారాణి ఆధ్వర్యంలో "మోకాళ్లపై నిరసన" తెలిపారు.

మంగళగిరి రూరల్ మండలం, కృష్ణాయపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు అవల రవికిరణ్, గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం కాగడాల ర్యాలీ నిర్వహించారు. లైబ్రరీ సెంటర్ నుంచి శివాలయం వరకు పెద్ద ఎత్తున కాగడాల ర్యాలీ చేపట్టారు. వృద్ధులు, మహిళలు, పిల్లలు సైతం ర్యాలీలో పాల్గొన్నారు.

## కళ్లు తెరిపిద్దాం పేరుతో మరో నిరసన కార్యక్రమానికి నారా లోకేశ్ పిలుపు కు మద్దతుగా NRI TDP సెల్ పిలుపు...

అరాచక పాలన సాగిస్తున్న జగనాసురుడికి కళ్లు తెరిపిద్దాం - రేపు రాత్రి అనగా 29 అక్టోబర్ 23 7 గంటల నుంచి 7.05 మధ్య నిరసన కార్యక్రమం - కళ్లకు గంతలు కట్టుకుని ఇళ్ల వద్ద వాకిళ్ళు, బాల్కనీలో, విధుల్లోకి వచ్చి నినాదాలు చేద్దాం - చంద్రబాబు గారికి మద్దతుగా 'నిజం గెలవాలి' అంటూ నినాదాలు చేసి ఫోటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేద్దాం.




# వైసీపీనేతల మద్యం వ్యాపారాలపై సీబీఐ విచారణ జరిగితే...

- జగన్ రెడ్డి...విజయసాయిరెడ్డి.. వైసీపీనేతల మద్యం వ్యాపారాలపై సీబీఐ విచారణ జరిగితే ఏ1, ఏ2ల శాశ్వత నివాసం కృష్ణ జన్మస్థానమే లోకేశ్ మాటలతో తాడేపల్లిలో ఆక్రందనలు మొదలయ్యాయి
- చంద్రబాబుని అన్యాయంగా జైలుకు పంపి పైశాచిక ఆనందం పొందుతున్న జగన్ రెడ్డి.. నేడు లోకేశ్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక విజయసాయితో పిచ్చికూతలు కూయించాడు
- తాడేపల్లి కొంపకు సీబీఐ నోటీసులు వస్తున్నాయని తెలిసే విజయసాయి పిచ్చెక్కి మాట్లాడాడు
- చంద్రబాబే లక్ష్యంగా జగన్ రెడ్డి జైల్లో నడుపుతున్న వ్యవహారాలపై నోరు విప్పవేం విజయసాయి?
- రాష్ట్రంలో జరిగే మద్యం తయారీ.. విక్రయాలపై సీబీఐతో విచారణ జరిపిస్తే విజయసాయి.. మిథున్ రెడ్డి.. జగన్ రెడ్డిల మద్యం మాఫియా మొత్తం బయటపడుతుంది
- మద్యం అమ్మకాలతో ప్రభుత్వ ఖజానాకు ఎంత వస్తోంది... జగన్ కు ఎంత ముట్టిందనే వివరాలు బయటపెట్టే దమ్ము, ధైర్యం విజయ సాయిరెడ్డికి ఉన్నాయా?
- శరత్ చంద్రారెడ్డిని లిక్కర్ స్కామ్ నుంచి బయటపడేయడానికి జగన్ రెడ్డి.. విజయసాయిరెడ్డి ఏకంగా ఏపీకి ప్రయోజనాల్నే ఢిల్లీ పెద్దలకు తాకట్టుపెట్టారు.
- అవినాశ్ రెడ్డి బెయిల్ రద్దుకావడం.. బాబాయ్ హత్యకేసులో తాడేపల్లి కొంపలోని ఇద్దరికి సీబీఐ నోటీసులు రావడం ఖాయం.
- వ్యవస్థల్ని మేనేజ్ చేస్తూ...న్యాయస్థానాలకు తప్పుడు సమాచారమిస్తూ.. జగన్, విజయసాయి తప్పించుకుంటున్నారు
- టీడీపీ అధికారంలోకి రాగానే ఏ1, ఏ2లు తిన్నదంతా కక్కించి వారిని శాశ్వతంగా జైలుకు పరిమితం చేస్తుంది
- దేవినేని ఉమామహేశ్వరరావు (మాజీ మంత్రి)

**మంగళగిరి:** సామాజిక సాధికార బస్సుయాత్రలో.. విలేకరుల సమావేశంలో విజయసాయిరెడ్డి పిచ్చికుక్క కరిచినవాడికంటే దారుణంగా పిచ్చిప్రేలాపనలు పేలాడని, జగన్ రెడ్డి.. విజయసాయిరెడ్డిలు తమకున్న అవలక్షణాలను. ఇతరులకు అంటగట్టేందుకు విష ప్రచారాన్ని నమ్ముకున్నారని, అన్యాయంగా 50 రోజుల నుంచీ టీడీపీ అధినేత చంద్ర బాబుని జైల్లో పెట్టి తాడేపల్లి ప్యాలెస్ లోని వారు పైశాచిక ఆనందం పొందుతున్నారని, ప్రభుత్వ న్యాయవాదులతో కోర్టుల్లో పొంతనలేని వాదనలు వినిపిస్తూ, జగన్ రెడ్డి కావా లనే చంద్రబాబు కేసు విషయంలో కాలయాపన చేస్తున్నాడని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు.

" ప్రజల సొమ్ముని ప్రభుత్వ న్యాయవాదులకు దోచిపెడుతూ.. చంద్రబాబును జైలు నుంచి బయటకు రాకుండా చేయడం కోసం నానా అవస్థలు పడుతున్న జగన్ రెడ్డి.. నేడు లోకేశ్ మీడియా ద్వారా సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. చంద్రబాబు ని జైల్లో కలిసిన అనంతరం లోకేశ్ మీడియాతో మాట్లాడింది చూశాక తాడేపల్లి కొంపలో ఆక్రందనలు మొదలయ్యాయి. ఆ ప్రభావంతోనే విజయసాయిరెడ్డి మీడియా ముందు కొచ్చి పిచ్చికూతలు కూశాడు. చంద్రబాబుకి మద్దతుగా దేశంతో పాటు.. ప్రపంచవ్యాప్తంగా లభిస్తున్న ఆదరాభిమానా లు జగన్ రెడ్డి దాచాలనుకున్నా దాగడం లేదు. రేపు హైదరాబాద్ లో జరగబోయే గ్రాటిట్యూడ్ కన్సర్ట్ కార్యక్రమం నిజంగా జగన్ చెవులు చిల్లులు పడేలా చేస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. లోకేశ్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే విజయసాయిరెడ్డి టీడీపీ నేతలపై నోరు పారేసు కున్నాడు. జగన్ అండతో తాను.. మిథున్ రెడ్డి కలిసి చేస్తున్న లిక్కర్ వ్యాపారం గురించి విజయ సాయి మాట్లాడగలడా?

రాష్ట్రంలో జరిగే మద్యం తయారీ.. విక్రయాలపై సీబీఐతో విచారణ జరిపిస్తే విజయసాయి.. మిథున్ రెడ్డి.. జగన్ రెడ్డిల మద్యం మాఫియా మొత్తం బయటపడుతుంది.

విజయసాయిరెడ్డి.. మిథున్ రెడ్డిల డిస్టిలరీ నుంచి రోజుకి లక్షకేసుల కల్తీమద్యం బయ టకు వస్తుంటే, 50వేల కేసుల మద్యాన్నే లెక్కల్లో చూపుతున్నారు. బీరా 91 అనే రకం బీరు ఊటీ సమీపంలో తయారవుతుంటే, దాన్ని విజయసాయి.. మిథున్ రెడ్డిలు బూమ్ బూమ్ బీర్ గా ఏపీలో విక్రయిస్తున్నారు. కేవలం రూ.30, రూ.40లకు తయా రయ్యే బీర్ ను రూ.200 నుంచి రూ.250కు రాష్ట్రంలో విక్రయిస్తున్నారు. రాష్ట్రంలో జరిగే మద్యం తయారీ.. విక్రయాలపై సీబీఐతో విచారణ జరిపిస్తే విజయసాయి.. మిథు న్ రెడ్డి.. జగన్ రెడ్డిల మద్యం మాఫియా మొత్తం బయటపడుతుంది. రాష్ట్రంలో ఉన్న 20 ప్రధాన డిస్టిలరీలు అన్నీ జగన్ రెడ్డి.. విజయసాయిరెడ్డి..వారి బంధువులు.. వైసీపీ నేతల కన్నుసన్నల్లోనే నడుస్తున్నాయి. మద్యం అమ్మకాల ద్వారా వచ్చే సొమ్ములో ప్రభుత్వ ఖజానాకు జమ అవుతోంది చాలా తక్కువ మొత్తమే. నాలుగున్నరేళ్లలో మద్యం అమ్మకాల రూపంలో వచ్చిన సొమ్మే తాడేపల్లి కొంపకు రూ.లక్షకోట్లు చేరింది. 20 ప్రధాన డిస్టిలరీల్లో ఎంత మద్యం తయారవుతోంది.. ఎంత బయటకు సరఫరా అవు తోంది.. ప్రభుత్వానికి ఎంత ట్యాక్స్ కట్టారు.. మద్యం అమ్మకాలతో ఖజానాకు ఎంత వచ్చింది.... జగన్ కు ఎంత ముట్టిందనే వివరాలు బయటపెట్టే దమ్ము, ధైర్యం విజయ సాయిరెడ్డికి ఉన్నాయా? తన అల్లుడు శరత్ చంద్రారెడ్డిని లిక్కర్ స్కామ్ నుంచి బయటపడేయడానికి జగన్ రెడ్డి.. విజయసాయిరెడ్డి ఏకంగా విభజన చట్టం ప్రకారం ఏపీకి దక్కాల్సిన ఆస్తుల్నే ఢిల్లీ పెద్దలకు తాకట్టుపెట్టేశారు. శరత్ చంద్రారెడ్డి నోరు విప్పి తే తమ బండారం బయటపడుతుందని విజయసాయి... జగన్ లు ఢిల్లీ పెద్దలతో లాలూచీ పడింది నిజం కాదా? అదాన్ డిస్టిలరీ విజయసాయి బినామీలు నడుపుతు న్నది నిజంకాదా? ఎస్పీవై రెడ్డికి చెందిన డిస్టిలరీని లాక్కొని దానిద్వారా ఎంత కల్తీ మద్యం తయారుచేశారో విజయసాయి చెప్పాలి. కల్తీ మద్యంతో 30లక్షల మంది పేదల జీవితాలతో జగన్ రెడ్డి ఆటలాడింది నిజంకాదా?

తాడేపల్లి కొంపకు సీబీఐ నోటీసులు వస్తున్నాయని తెలిసే విజయసాయి పిచ్చెక్కి మాట్లాడుతున్నాడు జగన్ రెడ్డి.. చంద్రబాబే లక్ష్యంగా జైల్లో నడుపుతున్న వ్యవహారా లపై నోరు విప్పవేం విజయసాయి?

తాడేపల్లి కొంపకు సీబీఐ నోటీసులు రాబోతున్నాయని తెలిసే విజయసాయిరెడ్డి పిచ్చెక్కి మాట్లాడుతున్నాడు. నవంబర్ 20, 21 తేదీల్లో హైదరాబాద్ లోని సీబీఐ కార్యాలయానికి హాజరుకావాలని ఇప్పటికే తాడేపల్లి కొంపకు నోటీసులు వచ్చాయని సమాచారం. తానొక రాజ్యసభ సభ్యుడిని అనే విషయం కూడా మర్చిపోయి విజయ సాయి మతిలేకుండా మాట్లాడుతున్నాడు. చంచల్ గూడా జైల్లో జగన్ తోకలిసి 16 నెలలు ఉన్నాకూడా విజయసాయిరెడ్డిలో మార్పురాలేదు. చంద్రబాబు, గతంలో జగన్మోహన్ రెడ్డి లాగా జైల్లో రాజభోగాలు అనుభవించడంలేదు విజయసాయి. చంద్ర బాబు జైల్లో ఉన్న దృశ్యాలను బయటకు వదిలి పైశాచిక ఆనందం పొందిన జగన్ .. విజయసాయిరెడ్డి ఇప్పటికీ రాజమహేంద్రవరం జైల్లో జరిగే పరిణామాలపై స్పందించ డం లేదు. గంజాయి ప్యాకెట్లు జైల్లోకి ఎలావస్తున్నాయో.. రిమాండ్ ఖైదీ వద్ద పెన్ కెమెరా ఎలా ఉందో... జైలు పరిసరాలపై డ్రోన్ ఎలా ఎగిరిందో జైళ్ల శాఖ డీఐజీ వద్ద.. విజయసాయివద్ద సమాధానం లేదు. సాయంత్రం 6 దాటగానే జైళ్ల శాఖ డీఐజీ ప్రెస్ మీట్లు పెట్టడం నిబంధనలకు విరుద్ధం కాదా? బయటివ్యక్తులు ఎవరూ సాయంత్రం 6 దాటాక జైలుపరిరసరాల్లో కూడా ఉండటానికి వీల్లేదు. మీడియా ముసుగులో ఎవరు జైల్లోకి వెళు తున్నారో..ఎక్కడ తిరుగుతున్నారో తెలియదు. చంద్రబాబు ఏసీబీ కోర్టు న్యాయమూర్తికి రాసిన లేఖ నేరుగా జడ్జీకి అందకుండా ప్రభుత్వమే కాలు అడ్డం పెడు తోంది. ఆర్థిక మంత్రి బుగ్గన బంధువు, రాజమహేంద్రవరం జైల్లో ఎందుకున్నాడు? చంద్రబాబు కంటికి శస్త్రచికిత్స చేయాలని ఆయన్ని పరిశీలించిన వైద్యులు చెబితే, మరలా అవసరంలేదని జైళ్లశాఖ డీఐజీ ఎలా చెబుతాడు? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పగలవా విజయసాయి?

బెంగుళూరు హవాలా బ్రోకర్ ద్వారా ఎన్నివందలకోట్లు జగన్ ఢిల్లీకి పంపాడు విజయసాయి? బెంగుళూరు హవాలా బ్రోకర్ విజయకుమార్ ద్వారా ఎన్నివందలకోట్లు జగన్ ఢిల్లీకి పంపాడో విజయసాయిరెడ్డి చెప్పాలి. చంద్రబాబుని బయటకు రాకుండా చేయడం కోసం చివరకు విజయసాయి.. జగన్ రెడ్డి ఢిల్లీలో చేయకూడని పనులు చేయడానికి సిద్ధమయ్యారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు దక్కాల్సిన రూ.1,14,000కోట్లను దారిమళ్లించి, పేదల జీవితాలతో చెలగాటమాడిన జగన్ రెడ్డి కంటే నిజమైన పెత్తందారు ఎవరూ ఉండరు. సామాజిక న్యాయానికి విలువ లేకుండా చేసిన జగన్.. దాదాపు లక్ష బ్యాక్ లాగ్ పోస్టుల్ని భర్తీ చేయకుండా పేద యువతకు నమ్మకద్రోహం చేశాడు. 14లక్షల ఎకరాల అసైన్డ్ భూములు.. వక్ఫ్ భూములు.. చర్చిల పరిధిలోని భూముల్ని కబ్జా చేయడానికి జగన్ రెడ్డి.. విజయసాయిరెడ్డి కుట్రలు చేస్తున్నారు.

వ్యవస్థల్ని మేనేజ్ చేస్తూ...న్యాయస్థానాలకు తప్పుడు సమాచారమిస్తూ.. జగన్, విజయసాయి తప్పించుకుంటున్నారు టీడీపీ అధికారంలోకి రాగానే ఏ1, ఏ2లు తిన్నదంతా కక్కించి వారికి శిక్షలు పడేలా చేస్తుంది

చంద్రబాబుని అన్యాయంగా జైలుకు పంపి 50 రోజులైనా జగన్ రెడ్డి ఎందుకు ఏమీ పీకలేకపోయాడో విజయసాయిరెడ్డి సమాధానం చెప్పాలి. ఫైబర్ నెట్ ఎండీ గౌతమ్ రెడ్డి తప్పుడు ఫిర్యాదు చేస్తే దాన్ని అడ్డంపెట్టుకొని చంద్రబాబుపై మరో తప్పుడు కేసు పెడతారా? అమరావతికి రైతులు భూములిస్తే వాటిలో.. రాజధాని నిర్మాణాల్లో తప్పు జరిగిందని దుష్ప్రచారం చేసి తప్పుడు కేసుల పెడతారా? అంగళ్లు ఘటనకు సంబం ధించి కిందికోర్టులు..హైకోర్టులో టీడీపీనేతలకు బెయిల్ వస్తే... బెయిల్ రద్దు చేయించ డానికి జగన్ రెడ్డి సుప్రీంకోర్టుకు వెళ్లి.. వందలకోట్లు ఖర్చుచేసింది నిజంకాదా? వ్యవస్థ ల్ని మేనేజ్ చేస్తూ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.. విజయసాయిరెడ్డి.. జగన్ రెడ్డిలు కోర్టుల నుంచి తప్పించుకుంటున్నారు. జగన్ రెడ్డిపై ఉన్న మొత్తం కేసులు 38. డిశ్చార్జ్ పిటి షన్లు ..బెయిల్ పిటిషన్లు వేస్తూ న్యాయస్థానాల నుంచి తప్పించుకుంటూ బయట తిరుగుతున్నాడు. జగన్ రెడ్డి..విజయసాయిరెడ్డిల బాగోతం దాచాలన్నా దాగేది కాదు. సీబీఐ, ఈడీలు వేసిన ఛార్జ్ షీట్లు, తండ్రి ముఖ్యమంత్రిగా ఉండగా జగన్ కంపెనీల్లోకి వచ్చిన పెట్టుబడులపై నోరు విప్పే ధైర్యం విజయసాయి రెడ్డికి ఉందా? జగతి పబ్లికేషన్స్ సహా..ఇతర జగన్ కంపెనీల్లోకి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలోనే వరదలా పెట్టుబడులు ఎలా వచ్చాయో.. ఎందుకొచ్చాయో కోర్టులకు చెప్పగలవా విజయసాయి ? వివేకానందరెడ్డి హత్యకేసులో నిందితుడిగా ఉన్న అవినాశ్ రెడ్డిని కాపాడటానికి జగన్ రెడ్డి డ్రామాలు ఆడింది నిజం కాదా విజయసాయి? అవినాశ్ రెడ్డి బెయిల్ రద్దు కావడం..

వివేకాహత్యకేసులో తాడేపల్లి కొంపలో ఉండే వారి రెండుపేర్లు బయటకు రావడం ఖాయం. ఈ చీకటి వ్యవహారాలన్నీ బయటపెట్టి.. జగన్, విజయసాయి రెడ్డి లు అడ్డగోలుగా తిన్న ప్రజల సొమ్ము మొత్తం టీడీపీ అధికారంలోకి రాగానే కక్కిస్తుంది. " అని దేవినేని ఉమా తేల్చిచెప్పారు.






S RICE TRADERS
Vijayawada
9849741984

# RAJADHNI CLASSFIED Ad. Call
## 9440662699, www.rajadhanivartalu.com

- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్ , మంగళగిరి 08645-230101

- ఎయిమ్స్ హాస్పిటల్
మంగళగిరి
94930657

- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ
నీరుకొండ
0863-2429299

- విట్ యూనివర్సిటీ, ఏపీ
ఐనవోలు
0863-2370444

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ,
గుంటూరు
0863-2119726

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ
స్పెషాలిటీ హాస్పటల్
డా.యంఎ. రెహమాన్
విజయవాడ
0866-2475087

- చింతలూరు ఆయుర్వేదం
డాక్టర్ డి.విశ్వనాథ్
9032990138

- డా. రహీమ్ బాషా
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
మందడం
87902 27564

- శాస్త్రి బామ్ ఆయుర్
మంగళగిరి
7999959999

- రవికాంత్
ఐటీ కన్సల్టింగ్
9908188454

- వీడియో షూటింగ్
హరీష్
9666643567

- యాన్ఆర్ఐ ఇన్సూరెన్స్
నవీన్
6305479394

- గాలిసా రియల్ ఎస్టేట్
అమరావతి
7288851163

- మధు గ్రాఫిక్స్ డిజైనర్
హైదరాబాద్
6303728907

- ఈకామర్స్ కన్సల్టింగ్
నవీన్
9008640610

- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్
అసోసియేషన్
9394139239
8143444459

- ఎట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్
మంగళగిరి
0866-2466675

- ఐవిస్ ఇ-సర్వీలియన్సు
కంపెనీ
మంగళగిరి
040-40038590

- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్
తాడేపల్లి
8004252422

- చైతన్య జి.జి బ్యాంక్
రాయపూడి
గుంటూరు జిల్లా
08645-244266

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల
పరస్పర సహాయ సహకార
గృహనిర్మాణ సంఘం
0866-2452129

- ఏపీ యన్ ఆర్ టి హెల్ప్ లైన్
తాడేపల్లి
0863-2340678

- యూ యస్ ఎ
స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్
001-2489965595

- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్
మంగళగిరి
9959308664

- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్
మంగళగిరి
08645-234002

- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు
మంగళగిరి
789998999

- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి
దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి
సంఘం లిమిటెడ్
08645-275239

- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్
మంగళగిరి
994860855

- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్
7793903754
digitalexponents.in

- నాని స్వీట్స్
మంగళగిరి
8374220220
9989229799

- అయ్యూబ్ బిర్యానీ హౌస్
ఇబ్రహీంపట్నం
9502727306

- ఇమ్మానుయేల్ చర్చ్
ఐనవోలు
9866777439

- రామయ్య చారిటబుల్ ట్రస్ట్
ప్రెసిడెంట్ చి.రమేష్
మంగళగిరి
0863-999999

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్)
ఫోన్: 9100669324

- జానీ మ్యారేజ్ లింక్స్
విజయవాడ
985394613

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం
0891-2763332

- జ్ఞానానందం
ఐనవోలు చర్చ్
8790878542

- Centuriaon University
Rollavaka , AP
9840015963

- NOVOTEL
VIJAYAWADA
0866-6688999

- Crystal Constructions
GAted Community, NRI Hospital Road, Srinivasam Apartment,
Mangalagiri
9440662699

- అరవింద స్కూల్
వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్
మంగళగిరి
08645-246878

- SPRITS Colleges
Kadapa
9848664650

- Sri Venkateswara panbrokers
Guntur
0863-2228628

- Bismilla Biryani Point
Tadepalli
6300096288

- VIVA School
Nambur
0866 668 8999

- K. Satyanarayana Murthy
Advocate
High Court of AP
9849332679

- Adarsha Educational Society
Visakhapatnam
0891-287 4605

- Sri Sivanath Ayurvedic Clinic
Vijayawada
09440 162256

- Khaleel Bhai Family Restaurent
Guntur
855087555

- Hotel Ilapuram
Vijayawada
0866-2575251

- IVY Overseas
Vijayawada
73375 55680

- AICA Events
9133133688

- Lemontree Premier
Vijayawada
0866-6919999

- Manipal Hospitals
Vijayawada
0866-2469700

- Christian Rights Protection Service of India
Vijayawada
79897 88645

- REDEFINE HR
CHENNAI
9440 63553

- Eurekha Child
An AID India Initiative
Chennai
89398 20480

- Rushad Opticals
Mangalagiri
99667 87654

- Madeena Trading Company
Vijayawada
9000628426

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan